# యెషయా 29వ అధ్యాయము

అరీయేలుకు శ్రమ. దావీదు దండు దిగిన అరీయేలు పట్టణమునకు శ్రమ సంవత్సరము వెంబడి
సంవత్సరము గడనీయుడి. పండుగలను క్రమముగా జరుగనీయుడి.
2 నేను అరీయేలును బాధింపగా దుఃఖమును విలాపమును కలుగును. అందుచేత అది నిజముగా నాకు
అగ్నిగుండమగును
3 నేను నీతో యుద్ధము చేయుచు నీచుట్టు శిబిరము వేయుదును. నీకెదురుగా కోట కట్టి ముట్టడి దిబ్బ
వేయుదును
4 అప్పుడు నీవు అణపబడి నేలనుండి పలుకుచుందువు. నీ మాటలు నేలనుండి యొకడు గుసగుసలాడు
నట్లుండును. కర్ణపిశాచి స్వరమువలె నీ స్వరము నేలనుండి వచ్చును
నీ పలుకు ధూళిలోనుండి గుసగుసలుగా వినబడును
5 నీ శత్రువుల సమూహము లెక్కకు ఇసుకరేణువులంత విస్తారముగా నుండును. బాధించువారి
సమూహము ఎగిరిపోవు పొట్టువలె నుండును. హఠాత్తుగా ఒక్క నిమిషములోనే యిది సంభవించును
6 ఉరుముతోను భూకంపముతోను మహా శబ్దముతోను. సుడిగాలి తుపానులతోను దహించు
అగ్నిజ్వాలలతోను సైన్యములకధిపతియగు యెహోవా దాని శిక్షించును
7 అరీయేలుతో యుద్ధము చేయు సమస్త జనుల సమూహమును దానిమీదను దానికోటమీదను యుద్ధము
చేయువారును దాని బాధపరచువారందరును రాత్రికన్న స్వప్నమువలె ఉందురు
8 ఆకలిగొన్నవాడు కలలో భోజనముచేసి మేల్కొనగా వాని ప్రాణము తృప్తిపడకపోయినట్లును
దప్పిగొనినవాడు కలలో పానముచేసి మేల్కొనగా సొమ్మసిల్లినవాని ప్రాణము ఇంకను ఆశగొని
యున్నట్లును సీయోను కొండమీద యుద్ధము చేయు జనముల సమూహమంతటికి సంభవించును
9 జనులారా, తేరి చూడుడి విస్మయమొందుడి, మీ కండ్లను చెడగొట్టుకొనుడి గ్రుడ్డివారగుడి
ద్రాక్షారసము లేకయే వారు మత్తులైయున్నారు, మద్యపానము చేయకయే తూలుచున్నారు
10 యెహోవా మీ మీద గాఢనిద్రాత్మను కుమ్మరించియున్నాడు. మీకు నేత్రములుగా ఉన్న ప్రవక్తలను
చెడగొట్టియున్నాడు. మీకు శిరస్సులుగా ఉన్న దీర్ఘదర్శులకు ముసుకువేసియున్నాడు
11 దీనినంతటినిగూర్చిన ప్రకటన గూఢమైన గ్రంథవాక్యములవలె ఉన్నది
ఒకడు–నీవు దయచేసి దీని చదువుమని చెప్పి అక్షరములు తెలిసినివానికి వానిని అప్పగించును;
అతడు–అది నా వలన కాదు అది గూఢార్థముగా ఉన్నదని చెప్పును
12 మరియు–నీవు దయచేసి దీని చదువుమని చెప్పి అక్షరములు తెలియనివానికి దానిని అప్పగించును
అతడు–అక్షరములు నాకు తెలియవనును
13 ప్రభువు ఈలాగు సెలవిచ్చియున్నాడు –ఈ ప్రజలు నోటిమాటతో నాయొద్దకు వచ్చుచున్నారు
పెదవులతో నన్ను ఘనపరచుచున్నారు గాని, తమ హృదయమును నాకు దూరము చేసికొనియున్నారు.

వారు నా యెడల చూపు భయభక్తుల మానవుల విధులను బట్టి వారు నేర్చుకొనినవి.
14 కాగా నేను మరల ఈ జనులయెడల ఒక ఆశ్చర్యకార్యము జరిగింతును. బహుఆశ్చర్యముగా జరిగింతును.
వారి జ్ఞానుల జ్ఞానము వ్యర్థమగును. వారి బుద్ధిమంతుల బుద్ధి మరుగైపోవును
15 తమ ఆలోచనలు యెహోవాకు కనబడకుండ లోలోపల వాటిని మరుగుచేయ జూచువారికి శ్రమ
మమ్ము నెవరు చూచెదరు? మా పని యెవరికి తెలియును? అనుకొని చీకటిలో తమ క్రియలు
జరిగించువారికి శ్రమ
16 అయ్యో, మీరెంత మూర్ఖులు? కుమ్మరికిని మంటికిని బేధములేదని యెంచదగునా?
చేయబడిన వస్తువు దాని చేసినవారిగూర్చి– ఇతడు నన్ను చేయలేదనవచ్చునా?
రూపింపబడిన వస్తువులు రూపించినవానిగూర్చి–ఇతనికి బుద్ధిలేదనవచ్చునా?
17 ఇకను కొద్దికాలమైన తరువాతనే గదా లెబానోను ప్రదేశము ఫలవంతమైన పొలమగును
ఫలవంతమైన పొలము వనమని యెంచబడును
18 ఆ దినమున చెవిటివారు గ్రంథవాక్యములు విందురు. అంధకారము కలిగినను గాఢాంధకారము
కలిగినను గ్రుడ్డివారు కన్నులార చూచెదరు.
19 యెహోవాయందు దీనులకు కలుగు సంతోషము అధికమగును. మనుష్యులలో బీదలు ఇశ్రాయేలుయొక్క
పరిశుద్ధ దేవునియందు ఆనందించెదరు
20 బలాత్కారులు లేకపోవుదురు. పరిహాసకులు నశించెదరు
21 కీడుచేయ యత్నించుచు ఒక్క వ్యాజ్యెమును బట్టి యితరులను పాపులనుగా చేయుచు, గుమ్మములో
తమ్మును గద్దించువానిని పట్టుకొనవలెనని ఉరి నొడ్డుచు మాయమాటలచేత నీతిమంతుని పడద్రోయువారు
నరకబడుదురు.
22 అందుచేతను అబ్రాహామును విమోచించిన యెహోవా యాకోబు కుటుంబమునుగూర్చి యీలాగు
సెలవిచ్చుచున్నాడు –ఇకమీదట యాకోబు సిగ్గుపడడు. ఇకమీదట అతని ముఖము తెల్లబారదు
23 అతని సంతానపువారు తమ మధ్య నేను చేయు కార్యమును చూచునప్పుడు, నా నామమును
పరిశుద్ధపరచుదురు యాకోబు పరిశుద్ధదేవుని పరిశుద్ధపరచుదురు ఇశ్రాయేలు దేవునికి భయపడుదురు
24 చంచల బుద్ధిగలవారు వివేకులగుదురు సణగువారు ఉపదేశమునకు లోబడుదురు

# Isaiah 29

1 Woe to Ariel, to Ariel, the city where David dwelt! add ye year to year; let them kill sacrifices.

2 Yet I will distress Ariel, and there shall be heaviness and sorrow: and it shall be unto me as Ariel.

3 And I will camp against thee round about, and will lay siege against thee with a mount, and I will raise forts against thee.

4 And thou shalt be brought down, and shalt speak out of the ground, and thy speech shall be low out of the dust, and thy voice shall be, as of one that hath a familiar spirit, out of the ground, and thy speech shall whisper out of the dust.

5 Moreover the multitude of thy strangers shall be like small dust, and the multitude of the terrible ones shall be as chaff that passeth away: yea, it shall be at an instant suddenly.

6 Thou shalt be visited of the LORD of hosts with thunder, and with earthquake, and great noise, with storm and tempest, and the flame of devouring fire.

7 And the multitude of all the nations that fight against Ariel, even all that fight against her and her munition, and that distress her, shall be as a dream of a night vision.

8 It shall even be as when an hungry man dreameth, and, behold, he eateth; but he awaketh, and his soul is empty: or as when a thirsty man dreameth, and, behold, he drinketh; but he awaketh, and, behold, he is faint, and his soul hath appetite: so shall the multitude of all the nations be, that fight against mount Zion.

9 Stay yourselves, and wonder; cry ye out, and cry: they are drunken, but not with wine; they stagger, but not with strong drink.

10 For the LORD hath poured out upon you the spirit of deep sleep, and hath closed your eyes: the prophets and your rulers, the seers hath he covered.

11 And the vision of all is become unto you as the words of a book that is sealed, which men deliver to one that is learned, saying, Read this, I pray thee: and he saith, I cannot; for it is sealed:

12 And the book is delivered to him that is not learned, saying, Read this, I pray thee: and he saith, I am not learned.

13 Wherefore the Lord said, Forasmuch as this people draw near me with their mouth, and with their lips do honour me, but have removed their heart far from me, and their fear toward me is taught by the precept of men:

14 Therefore, behold, I will proceed to do a marvellous work among this people, even a marvellous work and a wonder: for the wisdom of their wise men shall perish, and the understanding of their prudent men shall be hid.

15 Woe unto them that seek deep to hide their counsel from the LORD, and their works are in the dark, and they say, Who seeth us? and who knoweth us?

16 Surely your turning of things upside down shall be esteemed as the potter’s clay: for shall the work say of him that made it, He made me not? or shall the thing framed say of him that framed it, He had no understanding?

17Is it not yet a very little while, and Lebanon shall be turned into a fruitful field, and the fruitful field
shall be esteemed as a forest?

18And in that day shall the deaf hear the words of the book, and the eyes of the blind shall see out of
obscurity, and out of darkness.

19The meek also shall increase their joy in the LORD, and the poor among men shall rejoice in the
Holy One of Israel.

20For the terrible one is brought to nought, and the scorner is consumed, and all that watch for
iniquity are cut off:

21That make a man an offender for a word, and lay a snare for him that reproveth in the gate, and turn
aside the just for a thing of nought.

22Therefore thus saith the LORD, who redeemed Abraham, concerning the house of Jacob, Jacob
shall not now be ashamed, neither shall his face now wax pale.

23But when he seeth his children, the work of mine hands, in the midst of him, they shall sanctify my
name, and sanctify the Holy One of Jacob, and shall fear the God of Israel.

24They also that erred in spirit shall come to understanding, and they that murmured shall learn
doctrine.